




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం ,
ఏప్రిల్ 16, 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## బలవంతపు భూసేకరణ ఆపకపోతే ఉద్యమం ఉద్ధృతం: వికారాబాద్‌లో కవిత



పరిగి ప్రాంత రైతుల నుంచి సాగు భూములను లాక్కుంటున్నారంటూ కవిత ధర్నా

అన్నదాతల పొట్ట కొట్టడం అన్యాయమని వ్యాఖ్య



## డీలిమిటేషన్ జనాభా ప్రాతిపదికన జరగాలని కాంగ్రెస్ ప్రభుత్వమే చట్టం చేసింది : ఏలేటి

దక్షిణాదికి అన్యాయం జరుగుతుందనే మేం 50% సీట్ల పెంపును అమలు చేస్తున్నామని వెల్లడి

## హైదరాబాద్ సహా పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ హెచ్చరిక



తెలంగాణలో పలు ప్రాంతాల్లో 43 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు

రానున్న 3 రోజుల్లో 1 నుంచి 2 డిగ్రీలు పెరిగే అవకాశం

వడగాలులు వీచే జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ



## సత్యసాయి జిల్లాలో భారీ పేలుడు.. 5గురి మృతి... 12 మంది పరిస్థితి విషమం

డిటోనేటర్లు, గ్యాస్ సిలిండర్లు పేలడంతో ఘటన

ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మృతి.. 20 మందికి తీవ్ర గాయాలు

క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రి సత్యకుమార్ ఆదేశం

కదిరి : శ్రీ సత్యసాయి జిల్లాలో తీవ్ర విషాద ఘటన చోటుచేసుకుంది. కదిరి మండలంలో ఓ ఇంట్లో నిల్వ ఉంచిన డిటోనేటర్లు, గ్యాస్ సిలిండర్లు పేలడంతో ఐదుగురు మృతి చెందారు. ఈ ఘోర ప్రమాదంలో మరో 20 మంది గాయపడ్డారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర భయాందోళనలు సృష్టించింది. వివరాల్లోకి వెళితే, కదిరి మండలం కుమ్మరవాండ్లపల్లి గ్రామంలోని ఓ కూలీ ఇంట్లో మంగళవారం ఈ దుర్ఘటన జరిగింది. ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన నాలుగు డిటోనేటర్లు మొదట పేలాయి. ఈ పేలుడు ధాటికి మంటలు చెలరేగి, అక్కడే ఉన్న గ్యాస్ సిలిండర్లకు అంటుకున్నాయి. దీంతో భారీ శబ్దంతో పేలుడు సంభవించి, ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది. ఈ ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను హుటాహుటిన కదిరి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో 12 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు. ఈ దుర్ఘటనపై మంత్రి సత్యకుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, అక్రమంగా డిటోనేటర్లు ఎందుకు నిల్వ ఉంచారనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

## నీటి భద్రత కోసం 'జలధార' యాక్షన్ ప్లాన్: సీఎం చంద్రబాబు

::: ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు సమీక్ష

పోలవరం ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని సూచన

జూన్ చివరి నాటికి వెలిగొండ మొదటి దశ పనులు పూర్తి చేయాలని లక్ష్యం

నేరడి బ్యారేజ్, చింతలపూడి కెనాల్‌కు త్వరలో టెండర్లు

రాష్ట్రంలో పెరిగిన భూగర్భ జలాలు.. లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల పునరుద్ధరణకు చర్యలు



అమరావతి : రాష్ట్రంలో నీటి భద్రతకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని, పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యాక గోదావరి జలాలను ఎలా వినియోగించుకోవాలో స్పష్టమైన 'జలధార యాక్షన్ ప్లాన్' సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. కుడి, ఎడమ కాలువలకు అనుసంధానంగా ఉన్న రిజర్వాయర్లు, చెరువులను నింపేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. బుధవారం తన క్యాంపు కార్యాలయంలో జలవనరుల శాఖపై ఆయన సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. పోలవరం, వెలిగొండ, హంద్రీనీవా సహా పలు కీలక ప్రాజెక్టుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పోలవరం ప్రాజెక్టును ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని, హోటళ్లు, షాపింగ్ ఏరియాలతో పాటు పోలవరం-పాపికొండలు-భద్రాచలం మార్గంలో బోటింగ్ సౌకర్యం కల్పించాలని సీఎం సూచించారు. గోదావరి పుష్కరాల నాటికి ప్రాజెక్టును ప్రారంభించేలా పనులు వేగవంతం

(మిగతా 2వ పేజీలో)



## టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేశ్.. కమిటీలలో సామాన్యులకు పెద్దపీట

పొలిట్‌బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీలను ప్రకటించిన టీడీపీ

కమిటీల కూర్పులో బడుగు, బలహీన వర్గాలకు పెద్దపీట

పొలిట్‌బ్యూరోలో సామాన్య కార్యకర్తలకు చోటు కల్పించిన అధిష్ఠానం

మహిళలకు, యువతకు ప్రాధాన్యతనిస్తూ నూతన కమిటీల ఏర్పాటు

అమరావతి : తెలుగుదేశం పార్టీలో నూతన నాయకత్వానికి, కొత్త సమీకరణాలకు అధిష్ఠానం శ్రీకారం చుట్టింది. పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా పొలిట్ బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీలను ప్రకటించింది. ఈ పునర్వ్యవస్థీకరణలో అత్యంత ముఖ్యమైన నిర్ణయంగా, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఏపీ మంత్రి నారా లోకేశ్‌ను నియమించారు. ఈ మేరకు టీడీపీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. సీనియర్ల అనుభవానికి, యువత ఉత్సాహానికి సమ ప్రాధాన్యం ఇస్తూ, సామాజిక కోణంలో కమిటీలను కూర్పు చేసినట్లు ఆయన తెలిపారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబు నాయుడు అన్ని సమీకరణాలను బేరీజు వేసుకుని ఈ కసరత్తు చేశారని పల్లా పేర్కొన్నారు. 29 మందితో పొలిట్‌బ్యూరో, 31 మందితో జాతీయ కమిటీ, 185 మందితో రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేశారు. పార్టీకి విధేయులుగా ఉంటూ, కష్టపడి పనిచేసిన వారికి ఈ నియామకాల్లో పెద్దపీట వేశామని స్పష్టం చేశారు. గతానికి భిన్నంగా, క్షేత్రస్థాయి కార్యకర్తలకు సైతం అత్యున్నత పదవులు

(మిగతా 2వ పేజీలో)

## నియోజకవర్గాల పునర్విభజన.. దక్షిణాదికి అన్యాయం జరిగితే తీవ్ర పోరాటం తప్పదు: కేటీఆర్

రేపు పార్లమెంట్ లో డీలిమిటేషన్ బిల్లు

దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం జరుగుతుందని సర్వత్ర ఆందోళన

దక్షిణాదికి అన్యాయం జరిగితే దేశ వ్యాప్తంగా ప్రజా ఉద్యమానికి దారి తీస్తుందన్న కేటీఆర్

దక్షిణాది ప్రజల విషయంలో బుద్ధిగా వ్యవహరించాలని కేంద్రానికి హితవు



హైదరాబాద్: దేశవ్యాప్తంగా నియోజకవర్గాల పునర్విభజనను అమలును వేగవంతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించిన రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్ బిల్లులను రేపటి నుంచి ప్రారంభమయ్యే పార్లమెంట్

(మిగతా 2వ పేజీలో)




## ఉపకులాల లెక్కలు బహిర్గతం.. రాష్ట్ర సామాజిక చిత్రం స్పష్టం

### మాదిగలే అతిపెద్ద వర్గం.. గణాంకాల్లో అగ్రస్థానం

బీసీల ఆధిపత్యం స్పష్టమైందన్న సర్వే నివేదిక

వందల ఉపకులాల మధ్య తీవ్ర అసమానతలు వెలుగులోకి

చిన్న వర్గాలు వెనుకబడే ప్రమాదం ఉందన్న నిపుణుల హెచ్చరిక

3.54 కోట్ల జనాభాలో బీసీల వాటా సగానికి పైగా

ఆరు కులాల చేతుల్లోనే సగం భూమి కేంద్రీకరణ

హైదరాబాద్: తెలంగాణలో నిర్వహించిన సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి--రాజకీయ కుల సర్వే రాష్ట్ర సామాజిక నిర్మాణాన్ని స్పష్టంగా ప్రతిబింబించింది. ఉపకులాల వారీగా జనాభా లెక్కలను ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడంతో, ఏ వర్గం ఎంత బలంగా ఉందో గణాంకాల రూపంలో బయటపడింది. ముఖ్యంగా ఎస్సీ వర్గానికి చెందిన మాదిగలు రాష్ట్రంలో అతిపెద్ద ఉపకులంగా నిలవడం గమనార్హం. మొత్తం జనాభాలో

(మిగతా 2వ పేజీలో)

## ఈ విషయంలో మనమంతా ఏకమవుదాం

::: చంద్రబాబు సహా దక్షిణాది రాష్ట్రాల సీఎంలకు రేవంత్‌రెడ్డి లేఖ

లోక్ సభ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై సీఎంలకు లేఖలు రాసిన రేవంత్

జనాభా ప్రాతిపదికన పునర్విభజన చేపడితే దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయని ఆందోళన

ఏపీ, కర్ణాటక, తమిళనాడు, కేరళ సీఎంలకు రేవంత్ రెడ్డి లేఖ



హైదరాబాద్: లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక చర్యలు చేపట్టారు. జనాభా ప్రాతిపదికన ఈ ప్రక్రియ చేపడితే దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయని ఆందోళన వ్యక్తం చేస్తూ, ఐక్య పోరాటానికి పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, తమిళ నాడు సీఎం ఎంకే స్టాలిన్, కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌లకు ఆయన లేఖలు రాశారు. ఈ అంశంపై దక్షిణాది రాష్ట్రాలన్నీ కలి సికట్టుగా ఉండాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. లోక్‌సభ సీట్ల సర్దుబాటును దక్షిణాది రాష్ట్రాల రాజకీయ హక్కులపై జరుగుతున్న దాడిగా రేవంత్ రెడ్డి అభివర్ణించారు. "దక్షిణాదిపై జరుగుతున్న ఈ దాడిని ఎదుర్కోవడానికి మనమంతా ఏకం కావాలి. ఢిల్లీలో మన గొంతుకను కాపాడుకోవాలి" అని తన లేఖలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను అనుసరించి జనాభా నియంత్రణను విజయవంతంగా అమలు చేసినందుకు దక్షిణాది రాష్ట్రాలకు బహుమతికి బదులుగా శిక్షపడుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల పార్లమెంటులో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గి, రాజకీయంగా ప్రాబల్యం కోల్పోయే

(మిగతా 2వ పేజీలో)

# పార్టీ కోసం నిరంతరం శ్రమించే గులాబీ సైనికుడిని కోల్పోవడం బాధాకరం - బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**- తెలంగాణ ఉద్యమ కాలం నుండి పార్టీ భావాజాలాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లే యువ నాయకుడు కర్నే అరవింద్ - మాజీ మంత్రి హరీష్ రావు**

**- కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటంలో క్రియాశీలకంగా వ్యవహరించాడు- క్యామ మల్లేష్**

ఇబ్రహీంపట్నం వార్త మిర్రర్ ప్రతినిధి

భారత రాష్ట్ర సమితి నాయకుడు, స్పోక్స్ పర్సన్ కర్నే అరవింద్ మృతి చెందిన విషయం తెలుసుకున్న భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు, మాజీ మంత్రి, సిద్దిపేట్ ఎమ్మెల్యే హరీష్ రావు, భువనగిరి పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్, మాజీ శాసనసభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఇబ్రహీంపట్నం లోని మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ అన్న గారి నివాసానికి చేరుకొని కర్నే అరవింద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కాలం నుండి పార్టీ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి వ్యక్తి, కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటంలో క్రియాశీలకంగా వ్యవహరించాడు, ప్రజల పక్షాన నిలబడే ఒక యువ నాయకుడిని కోల్పోవడం అత్యంత బాధాకరమని అన్నారు. తీవ్ర విషాదంలో ఉన్న కర్నే ప్రభాకర్ ని వారి కుటుంబ సభ్యులను కేటీఆర్, హరీష్ రావు ఓదార్చారు వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఇబ్రహీంపట్నం పట్టణ ప్రజలు, బందు మిత్రులు తదితరులు పాల్గొన్నారు





# చండూర్ మున్సిపాలిటీ కో ఆప్షన్ మెంబర్ గా ఎన్నికైన- కల్లేట్ల చంద్రకళ-మారయ్య సాగర్

**- కో ఆప్షన్ మెంబర్ గా సగర బిడ్డకు దక్కిన గౌరవంగా - పలువురి సగరుల ప్రశంసలు**



చండూరు వార్త మిర్రర్ ప్రతినిధి

చండూరు మున్సిపాలిటీలో 1వ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేసి స్వల్ప మెజార్టీతో ఓటమి చెందిన, కల్లెట్ల చంద్రకళ– మారయ్య సాగర్ ను చండూర్ మున్సిపాలిటీ పరిపాలనపై అవగాహన ఉన్న నాయకుడిగా, స్థానిక ప్రభుత్వ పాలనను బలోపేతం చేయడంలో భాగంగా చండూరు మున్సిపాలిటీ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని కల్లెట్ల చంద్రకళ –మారయ్య సాగర్ కు కో ఆప్షన్ మెంబర్ గా అవకాశం కల్పించారు, చండూరు మున్సిపాలిటీ కో ఆప్షన్ మెంబర్ గా సగర బిడ్డకు అవకాశం రావడం హర్షనీయమని తెలంగాణ సగర సంఘం నాయకులు అన్నారు, నల్లగొండ జిల్లా సగర సంఘం తరుపున హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు




## కోర్టు బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీగా ఎన్నికైన రామ్మోహన్ సాగర్ ను సన్మానించిన - అడ్వకేట్ ఆలేటి యాదగిరి సాగర్

**- సగరుల రక్షణ కోసం సగర న్యాయవాదుల సంఘం ఏర్పాటు చేద్దాం.!**



హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి

హయత్ నగర్ కోర్టు బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీగా ఎన్నికైన రామ్మోహన్ సాగర్ ను వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన మాజీ పి పి, మన ఆలోచన సాధన సమితి నాయకులు, సీనియర్ అడ్వకేట్ ఆలేటి యాదగిరి సాగర్ వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ హయత్ నగర్ కోర్టులో పలు బాధ్యతలు నిర్వహిస్తూ నిత్యం న్యాయవాద వృత్తిలో నిరుపేదలకు మద్దతుగా నిలుస్తున్న మా రామ్మోహన్ సాగర్ ను సన్మానించడం బాధ్యతగా భావిస్తున్నానని అన్నారు. న్యాయవాద వృత్తిలో సగరులకు పలు సూచనలు చేస్తూ ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్న రామ్మోహన్ సాగర్ ఆధ్వర్యంలో త్వరలో తెలంగాణ రాష్ట్ర సగర న్యాయవాదుల సంఘం ఏర్పాటు చేసి సగరులకు న్యాయ సలహాలు, చట్టపరంగా సగరులకు న్యాయం జరిగేలా చూడాలని త్వరలో సగర న్యాయవాదుల జేఏసీ ఏర్పాటు చేయాలని కోరారు. రామ్మోహన్ సాగర్ సానుకూలంగా స్పందించి తెలంగాణ రాష్ట్ర సగర న్యాయవాదుల సంఘాన్ని ఏర్పాటు చేసి సగరులకు అండగా ఉందామని తెలిపారు

# హిందూ సమ్మేళన కరపత్ర ఆవిష్కరణ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 16 జగిత్యాల పట్టణంలో స్థానిక భారత్ సురక్ష సమితి కార్యాలయం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు ఆధ్వర్యంలో విద్యానగర్ లోని ఎడ్ల అంగడి వద్ద గల రామాలయంలో నిర్వహించబోయే హిందూ సమ్మేళన కార్యక్రమానికి సంబంధించి కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సామాజిక సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు చిట్ల గంగాధర్, 22వ వార్డు కౌన్సిలర్ అరవ లక్ష్మి మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ స్థాపించి 100 సంవత్సరాలు అయిన సందర్భంగా దేశమంతటా హిందువులను సంఘటితం చేయటానికి హిందూ సమ్మేళనాలు నిర్వహించబడుతున్నాయని దానిలో భాగంగా జగిత్యాల పట్టణంలోని 12 బస్తీలలో ఈ సమ్మేళనాలు నిర్వహిస్తున్నామని హిందువులు తమ తమ బస్తీలలో జరిగే కార్యక్రమాలలో పాల్గొని తమ ఐక్యతను చాటాలని కోరారు. అలాగే 18వ తేదీన ఎడ్ల అంగడి వద్ద గల రామాలయంలో నిర్వహించే బోయే హిందూ సమ్మేళనానికి అధిక సంఖ్యలో హిందువులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్థానిక కౌన్సిలర్ అరవ లక్ష్మి కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి కాశీనాథం, కార్యదర్శి సింగం గంగాధర్, ఉపాధ్యక్షులు వేముల పోచమల్లు,



నరేందుల శ్రీనివాస్, ఇల్లెందుల పురుషోత్తం, బొందుకూరి శ్రీనివాస్, సిరిపురం గంగారాం, దొనకంటి రాజేశ్వరరావు, కొత్తకొండ భాశెట్టి దుబ్బ రాజం, తదితరులు పాల్గొన్నారు.

# మా అనుమతి లేకుండ మా భూమిని ఆక్రమిస్తున్నారు

**మేము అమృత్ పథకం కు భూమి ఇవ్వం**

**అధికారులకు ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేసిన స్పందన కరువు**

**మా భూమి లో పంట ధ్వసం చేస్తే ఉరుకోశీ**

**మేము పేద రైతులం మాకు ఉన్నది ఇదే కొద్దీ భూమి**

**అధికారులు మమ్మల్ని బెదిరిస్తున్నారు**

**ప్రభుత్వం మాకు న్యాయం చెయ్యాలి**

**విలేకరుల సమావేశంలో అమృత్ పథకం భూ భాదితులు**



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 16

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో అమృత్ పథకం భూ భాదితులు కుర్మా మల్లారెడ్డి, కుర్మ నారాయణ రెడ్డి, కుర్మా ప్రేమ్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఐకెపి భవనం దగ్గర ఇరువై గుంటల ప్రభుత్వ భూమిని అమృత్ పథకం కు ట్యాంక్ నిర్మాణం కోసం మా అనుమతి లేకుండ నియంతృత్వంతో అధికారులు మా పంట భూమిని లాక్కునేందుకు ప్రయత్నం చేస్తున్నారు. మేము పూర్తిగా ఇట్టి భూమిని ఆమోదించాము, ఇచ్చే నష్టపరిహారం తీసుకుని రైతులు భూమిని మాకు అప్పజెప్పాలని రైతులం అయినా మాకె అల్టిమేటం ఇచ్చారని మాకు ఉన్నదే ఈ కొద్దీ భూమి ఇది ఆక్రమించుకుంటే మాబ్రతుకులు రోడ్డున పడుతాయని ఆవేదన వ్యక్తం చేసారు. మాకు న్యాయం చెయ్యాలంటూ జిల్లా కలెక్టర్, జెసి కి, ఎమ్మెల్యే, ఎంపీ కి విజ్ఞప్తి చేసినప్పటికిని వారు చెప్తున్నా స్పందన లేదని, పట్టణంలోని రెవెన్యూ సర్వే నెంబర్ లు ళి 988/2/1/1/,ర ళి988/2/1/2/1ర ళి988/2/1/3/1ర భూమిలో ఇప్పటి వరకే మేము గ్రామ అభివృద్ధి కోసం ఐకెపి భవనం కు ఇచ్చామని, మా ద్రాతృత్వాన్ని గుర్తించి ప్రభుత్వ అధికారులు మాకు న్యాయం చేయవలసిందిగా పోయి అన్యాయంగా మాకు ఉన్న పంట భూమిని లాక్కువాలనుకోవడం సమంజసం కాదని తెలిపారు. ఇకనైనా మా భూమిలో పెట్టిన ప్రతిపాదనను అధికారులు విరమించుకోవాలని డిమాండ్ చేసారు. మాజీ సర్పంచ్ తురగ రాజారెడ్డి మాట్లాడుతు బలవంతంగా నిరుపేద రైతులు భూమిని లాక్కోవాలని చూడడం సరికాదని అన్నారు. గతంలో ప్రభుత్వశీ అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు అధికారుల సహకారంతో రైతులమే భూములు దానమిచ్చి గ్రామ అభివృద్ధికి దోహద పడ్డామని, ఇలా బలవంతంగా భూమిని లాక్కోవడం ఎక్కడ చూడలేదని రైతులతో సంబంధం లేకుండా భూమిని సర్వే చేయడం గ్రామ సభ పెట్టి ఆమోదించడం నష్టపరిహారం తక్షణమే ఇస్తామనడం కుట్ర పూరితంగా అధికారులు వ్యవహరిస్తున్నారు అని, వేరే చోట దాత భూమిని ఇచ్చేట సిద్ధంగా ఉన్నప్పటికిని ఇదే భూమి కావాలని అధికారులు పట్టు పట్టడం సరికాదని, తక్షణమే ఈ పేద రైతుల భూమిలో పెట్టిన అమృత్ ప్రతిపాదనలు విరమించుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో రాము లింగ రెడ్డి, జలపతి, లక్ష్మారెడ్డి, లింగారెడ్డి, వేణు, గంగాధర్, సురేంధర్, కుర్మ మల్లారెడ్డి, కుర్మ నారాయణ రెడ్డి, కుర్మ శ్రీనివాస్ రెడ్డి, బాధిత రైతులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా ట్రెండ్స్ వెంట పడకండి...

**ట్రాఫిక్ రూల్స్ పాటించండి:**

**సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్.....**



మాదాపూర్ వార్త మిర్రర్ : సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా, మాదాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కేఎల్ఎచ్ యూనివర్సిటీ, విద్యార్థులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ రోడ్డు భద్రత మరియు సామాజిక బాధ్యతపై దిశానిర్దేశం చేశారు. ప్రస్తుత సోషల్ మీడియా ట్రెండ్స్ గురించి విద్యార్థులతో జరిగిన ఇంటరాక్టివ్ సెషన్‌లో, ఐపీఎల్ జట్లు మరియు సినిమా హీరోల గురించి యువతలో విపరీతమైన చర్చ జరుగుతోందని సీపీ గుర్తించారు. మనం అభిమానించే సెలబ్రిటీలు లేదా క్రీడా బృందాలు ఎప్పుడైనా మన వ్యక్తిగత క్షేమం గురించి అడిగారా అని ప్రశ్నించారు. కేవలం మన కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు సమాజం మాత్రమే మన క్షేమాన్ని కోరుకుంటారన్నారు. కాబట్టి వారి కోసం మనం బాధ్యతాయుతంగా ప్రవర్తించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులకు సీపీ పలు సూచనలు చేస్తూ.. మొబైల్ ఫోన్ మన నియంత్రణలో ఉండాలని, మనం దానికి బానిసలం కాకూడదని హితవు పలికారు. ముఖ్యంగా వాహనాలు నడిపేటప్పుడు లేదా రోడ్లపై నడిచేటప్పుడు మొబైల్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలన్నారు . విద్యార్థులు తమ విలువైన సమయాన్ని కెరీర్ మరియు భవిష్యత్తుపై దృష్టి పెట్టాలన్నారు. ఇది రోడ్డు భద్రత యొక్క ఆవశ్యకతను సభలో ఉన్న వారందరికీ స్పష్టం చేసింది. రోడ్డు ప్రమాదాల తీవ్రతను విద్యార్థులకు వివరిస్తూ, గతంలో తమ కుటుంబాల్లో ఎవరికైనా ప్రమాదాలు జరిగాయా అని సీపీ అడగగా, పలువురు విద్యార్థులు తమ వ్యక్తిగత అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భం గా దీక్షిత మాట్లాడుతూ...2001 సమయంలో మా నాన్నగారు ఒక భయంకరమైన రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఆ ప్రమాదంలో ఆయన తన రెండు కాళ్లను కోల్పోయారు. ఆ అనుకోని సంఘటన వలన మా కుటుంబానికి కోలుకోలేని దెబ్బ తగిలించింది. అంతే కాకుండా మా జీవితాలను ఆర్థికంగా, సామాజికంగా, మానసికంగా పూర్తిగా మార్చివేసింది. అదే సమయంలో నేను కూడా రోడ్డు ప్రమాదాన్ని ఎదుర్కొన్నాను. ఒక చిన్న అజాగ్రత్త ఎంతటి పెద్ద విషాదానికి దారి తీస్తుందో మేము అనుభవించాం. ఆ ఘటనలు నా జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేని చేదు జ్ఞాపకాలుగా మిగిలిపోయాయి. అందుకే పోలీసులు మరియు అధికారులు చెబుతున్నట్లుగా, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలి. ప్రమాదం జరిగిన తర్వాత బాధపడటం కంటే, అది జరగకముందే జాగ్రత్తపడటం ఎంతో ముఖ్యము. రోడ్డుపై మనం తీసుకునే చిన్నపాటి జాగ్రత్తలు మన ప్రాణాలను మాత్రమే కాదు, మనపై ఆధారపడిన కుటుంబాన్ని కూడా కాపాడుతాయి. కాబట్టి బాధ్యతగా వాహనాలు నడుపుతూ, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, సురక్షితంగా జీవిద్దాం అన్ని ఆమె తెలుపుతూ మరో రోడ్డు ప్రమాద బాధితుడు, విద్యార్థి ఆల్బర్ట్ మాట్లాడుతూ..నేను ఒక ప్రమాదానికి గురయ్యాను, నాకు తీవ్ర గాయాలయ్యాయి. అది నాకు ఎంతో గుణపాఠాన్ని నేర్పింది. రోడ్డుపై వెళ్లేటప్పుడు ఎడమ, కుడి వైపుల గమనిస్తూ ఉండటం మరియు ట్రాఫిక్ నిబంధనలను పాటించడం చాలా ముఖ్యం. నాకు ఎదురైన ఆ అనుభవం ద్వారా నేను తెలుసుకున్నది ఏమిటంటే, ప్రయాణంలో వేగం కంటే ప్రాణం ముఖ్యం. వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి మరియు చిన్ స్ట్రాప్(హెల్మెట్ బెల్ట్ ) ను సరిగ్గా పెట్టుకోవాలి. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో రూల్స్ పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని కోరుకుంటున్నాను."ఈ సందర్భం గా రియా మాట్లాడుతూ...తాను టీవీల్లో మరియు రోడ్లపై జరిగే ప్రమాదాలను చూసినప్పుడు, సురక్షితంగా వాహనాలు నడపడం ఎంత ముఖ్యమో అర్థం చేసుకున్నానని తెలిపారు. తన వ్యక్తిగత అనుభవాల వల్ల ఈ అవగాహన మరింతగా పెరిగిందని అన్నారు. మనం బయటకు వెళ్లిన ప్రతిసారి ఇంట్లో మన కోసం ఎదురు చూస్తున్న కుటుంబ సభ్యులను గుర్తు పెట్టుకోవాలని ఆమె సూచించారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని, అందుకే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పకుండా పాటించాలని పేర్కొన్నారు. సురక్షితంగా వెళ్లి సురక్షితంగా తిరిగి రావడం మన బాధ్యత అని, కుటుంబం కోసం జాగ్రత్తగా డ్రైవ్ చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని, రోడ్డు భద్రతపై తమ అభిప్రాయాలను పంచుకున్న విద్యార్థులు దీక్షిత, ఆల్బర్ట్ మరియు రియాను సీపీ ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. విద్యార్థుల్లో ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన పెంపొందించడం, బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడమే ఈ అరైవ్ అలైవ్ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. ఈ సదస్సులో ట్రాఫిక్ డీసీపీ-× జే. రంజన్ రతన్ కుమార్, ఏడీసీపీ-× జి. హనుమంతరావు, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీలు కె. చంద్రశేఖర్ రెడ్డి, మాదాపూర్ లా అండ్ ఆర్డర్ సీ ఎచ్ . శ్రీధర్, కేఎల్ఎచ్ యూనివర్సిటీ డీన్ బి. ఆనంద్, కొండాపూర్ ఎంవీఐ నవీన్, మాదాపూర్ ట్రాఫిక్ ఎస్‌హెచ్ఓ ఎ. శ్రీధర్ కుమార్, ఆర్ఐ శ్రీకాంత్, డీఐ విజయ్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు .

# "కాంగ్రెస్ నాయకుల అసత్య ప్రచారాలపై బీజేపీ ఆగ్రహం"

**- కాంగ్రెస్ మాటలు గాలిలో మేడలాంటివి**

**- హామీల హంగామా తప్ప అమలు శూన్యం**

**- ఊర్కొండ మండల బీజేపీ అధ్యక్షుడు రాజేందర్ గౌడ్**



కల్వకుర్తి, ఏప్రిల్ 15 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఎమ్మెల్యేను విమర్శించాలంటే స్థాయి కావాలనే వ్యాఖ్యలను ఊర్కొండ బీజేపీ మండల అధ్యక్షుడు రాజేందర్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. బీజేపీ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ..ఒక వ్యక్తిని ప్రశ్నించడానికి స్థాయి అవసరం లేదని, అది ప్రతి పౌరుడికి ఉన్న రాజ్యాంగ హక్కని అన్నారు. 10 సంవత్సరాలు బీఆర్ఎస్‌లో ఉండి అవినీతి చేశారనే ఆరోపణలు సరైనవి కాదన్నారు. వారి పై బురద చల్లడం తప్ప మరేమీ లేదని విమర్శించారు. ఎమ్మెల్యే కక్షపూరితంగా భూముల సర్వే చేయించినప్పటికీ, ఎలాంటి అక్రమాలు లేవని స్పష్టమైందని తెలిపారు. మంచి వ్యక్తి పై బురద చల్లడం వారి అవివేకానికి నిదర్శనమని పేర్కొన్నారు. మోసపూరిత హామీలతో గెలిచిన ఎమ్మెల్యే ప్రతి గ్రామంలో బెల్ట్ షాపులు లేకుండా చేస్తానని చెప్పి మాట తప్పారని ఆరోపించారు. ప్రస్తుతం గ్రామాల్లో మద్యం ఏరులై పారుతోందని, దీని పై కాంగ్రెస్ నాయకులు దృష్టి పెట్టాలని సూచించారు. ఎంపీ డీకే. అరుణ సహకారంతో ఎలాంటి పదవి లేకుండా సమాజ సేవే లక్ష్యంగా పనిచేస్తున్న ముచ్చర్ల జనార్దన్ రెడ్డిని విమర్శించడం సరికాదని అన్నారు. దేశానికి గిరిజన మహిళను రాష్ట్రపతిని చేసిన ఏకైక పార్టీ బీజేపీ అని పేర్కొన్నారు. ప్రతి గ్రామం, తాండాల్లో సీసీ రోడ్లు వేయించిన ఘనత బీజేపీ నేత జనార్దన్ రెడ్డికే చెందుతుందని తెలిపారు. ఇక పై ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తే సహించబోమని బీజేపీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు లక్ష్మారెడ్డి, మండల ఉప అధ్యక్షులు కొమ్ము శీను,కార్యదర్శి పరశురాం,సందీప్, తదితరులు పాల్గొన్నారు.




# కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం బాలికలను అభినందించిన కలెక్టర్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 16

బుధవారం రోజున కలెక్టరేట్ కార్యాలయం జగిత్యాల నందు ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం రాయికల్ విద్యార్థినిలు అయిన ఎన్ నందిని 978/1000, ఎస్ శృతి 988/1000, డి విదూష 987/1000, ఎన్ సంజన 491/500, టీ స్నేహిత 469/500, ఎస్ వైష్ణవి 469/500 లను శ్రీయుత జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీమతి బిఎస్ లత, జిల్లా విద్యాశాఖ అధికారి రాము, జి సి డి ఓ శ్రీమతి నీరజ శాలువాలతో సత్కరించి అభినందించినారు. భవిష్యత్తులో ఇలాంటి విజయాలు మరిన్ని పొందాలని ప్రోత్సహించినారు. ఇట్టి కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం రాయికల్ ప్రత్యేక అధికారి ఎన్ శోభారాణి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## కలమడుగు తిరుపతికి (రాయికల్) దళిత రత్న అవార్డు ప్రధానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 16

తేది 14.04.2026 రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జరిపిన డా".బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రవీంద్ర భారతి లో జరిగిన కార్యక్రమంలో గోసంగి కుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి కలమడుగు తిరుపతి (రాయికల్) జగిత్యాల జిల్లా కితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళిత రత్న అవార్డు ప్రధానం చేయడం జరిగింది. డా "బి ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సావ కమిటీ వైస్ ఛైర్మన్ 57 ఉప కులాల రాష్ట్ర అధ్యక్షులు బైరి వెంకటేశం చేతుల మీదుగా దళిత రత్న అవార్డు అందచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మల్లెల సాయి చరణ్, రాష్ట్రఉపాధ్యక్షులు ఔషధం రవీందర్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి కలమడుగు తిరుపతి మాట్లాడుతూ నేను చేసిన సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళిత రత్న అవార్డు ఇవ్వడం చాలా సంతోషం గా ఉందని, రాబోయే రోజుల్లో కూడా మరెన్నో సేవకార్యక్రమాలు చేసి మరిన్ని మన్ననలను పొందుతానాని తెలియజేశారు. అలాగే అవార్డు రావడానికి కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షులు మల్లెల సాయి చరణ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## భూ భారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**- రాయికల్ తహసీల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్**



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 16

బుధవారం రోజున జగిత్యాల జిల్లా రాయికల్ మండలం తహసిల్దార్ కార్యాలయంను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్ లత. భూ భారతికి సంబంధించిన పెండింగ్ అంశాలు, ఓటరు జాబితా సవరణ, సాధాబైనామ కు సంబంధించిన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్ లత మాట్లాడుతూ నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. మీసేవ సర్టిఫికెట్లను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సర్టిఫికెట్ల ప్రజలకు అందించవలసిందిగా అధికారులకు ఆదేశించారు. జనగణన-2027 మొదటి విడతలో భాగంగా ఇండ్ల గణన విధులు అధికారులు, సిబ్బంది సమన్వయంతో సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. జనగణనకు ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లను నియమించడం జరుగుతుందని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా మొదటి విడత ఇండ్ల గణన ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించాలని చెప్పారు. నివేదికలను సమయానికి సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో రాయికల్ తహసీల్దార్ నాగార్జున, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## ఐటీ హబ్‌లో ఉద్యోగ మోసాల నివారణ పై సమావేశం....

మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్‌లోని ఐటీ హబ్ ప్రాంతంలోని ఐస్ప్రౌట్ భవనంలో కో-వర్కింగ్ స్పేస్ ప్రొవైడర్లతో ఉద్యోగ మోసాల నివారణపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి డీసీపీ ఉద్యోగ మోసాలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మార్గనిర్దేశం చేశారు. కో-వర్కింగ్ స్థలాలను అద్దెకు ఇచ్చేముందు సంబంధిత సంస్థల నేపథ్యం, కార్యకలాపాలు, అందిస్తున్న ఉద్యోగాల స్వరూపం, శిక్షణ విధానం, శిక్షణ పొందుతున్న వారి సంఖ్య, గత చరిత్ర, కేసుల వివరాలు వంటి అంశాలను తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. సంస్థలపై సమగ్ర నేపథ్య పరిశీలన చేయడం ద్వారా మోసాలను నివారించవచ్చని తెలిపారు. సమావేశంలో మాదాపూర్ డివిజన్ ఏసీపీ, మాదాపూర్ మరియు రాయదుర్గం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా కొత్తగూడెం యువ సర్పంచ్ చెరుకుపల్లి బీరయ్య జన్మదిన వేడుకలు

వార్త మిర్రర్ సంస్థాన్ నారాయణపురం జిల్లా

ప్రతినిధి సంస్థాన్ నారాయణపురం మండలం కొత్తగూడెం గ్రామ యువ సర్పంచ్ చెరుకుపల్లి బీరయ్య జన్మదిన వేడుకలను గ్రామ యువకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనతో కేక్ కట్ చేయించి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు సంగిశెట్టి ధనుంజయ,సింగం కృష్ణ,గ్రామ యువకులు బర్ల వెంకటేశం,అనంత లక్ష్మయ్య, బాలం శంకర్, అనంతల రాములు,నీళ్ల లింగస్వామి,చెరుకుపల్లి లింగస్వామి, తదితరులు, పాల్గొన్నారు.

# అనారోగ్యం తో వ్యక్తి ఆత్మహత్య

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 16



జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కట్కాపూర్ గ్రామానికి చెందిన కానుగంటి నాగరాజు తండ్రి మల్లయ్య వయస్సు 27 సశీ. అను వ్యక్తి గత మూడు సంవత్సరాలుగా అనారోగ్యం పాలై ఆసుపత్రిలో చూపించుకున్నా కూడా అనారోగ్యం తగ్గకపోవడం వల్ల డిప్రెషన్ కు లోనై రోజు మద్యం తాగుతూ మద్యానికి బానిసై ఆత్మహత్య చేసుకుంటాను అని అంటుండేవాడని, అదే క్రమంలో తేదీ 14-4-2026 రోజున రాత్రి 9: 30 గం లకు ఆత్మహత్య చేసుకుంటానని కానుగంటి నాగరాజు తన ఇంటి బంగ్లా ఎక్కి కిందికి దూకగా తలకు వెనుక భాగంలో తీవ్రమైన రక్తదాయమై అక్కడికక్కడే మరణించినాడు. ఇట్టి మరణం గురించి ఫిర్యాది కానుగంటి గంగవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏ.ఎస్.ఐ సైఫుద్దీన్ తెలిపినారు.



# విద్యుత్ సమస్యల నివారణకే పరిష్కార వేదికలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 16

వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకే మండలాల వారీగా విద్యుత్ సమస్యల పరిష్కార వేదికలు నిర్వహిస్తు న్నట్లు తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ సి.జి.ఆర్.ఎఫ్. చైర్ పర్సన్ ఎరుకల నారాయణ పేర్కొన్నారు. జగిత్యాల రూరల్ సబ్ డివిజన్ పరిదిలోని వద్దేలింగాపూర్, రాయికల్, సారంగాపూర్, బీర్పూర్ సెక్షన్లోని విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలోని వినియోగదారుల సమస్యల పరిష్కారానికి గాను బుధవారం రాయికల్ మండలం లోని వద్దేలింగాపూర్ సబ్ స్టేషన్ లో వినియోగదారుల పిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించారు. విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక ఛైర్పర్సన్ ఎరుకల నారాయణ మాట్లాడుతూ వినయోగదారులకు మెరుగైన విద్యుత్ అందించేందుకు విద్యుత్ శాఖ ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తుందన్నారు. సమావేశంలో విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక సభ్యులు సలంద్ర రామకృష్ణ, శేర్ల సత్యనారాయణ, మగ్రిపెల్లి రాజాగౌడ్, ఎస్ఈ సుదర్శనం, డీఈఈ గంగారాం, ఎస్ఏఓ శ్రీనివాస్, ఏడిఈ సింధూర్ శర్మ, ఏఏఓ శంకర్, ఏఇ రాజేశం, సబ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, లైన్ ఇన్స్పెక్టర్ లక్ష్మయ్య, లైన్మెన్ ఆంజనేయులు, విద్యుత్ సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.

# ఘనంగా అడికే దేవాన్ష్ బర్త్ డే వేడుక



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 15.. అడికే సంజీవ్ కుమార్ అడికే వినోద కుమారుడు అడిగి దేవాన్ష్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు దేవాన్షుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ కమిటీలో చోటు కల్పించాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు వినతి

**జిల్లా అధ్యక్షులు బీర్ల ఐలయ్యను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన -ఎండి రహీం షరీఫ్**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతిని

యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను హైదరాబాద్ తన కార్యాలయంలో

మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సన్మానించిన కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ మైనార్టీ నాయకులు ఎండి రహీం షరీఫ్ అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ కమిటీలో చోటు కల్పించాలని కోరారు బిర్ల ఐలయ్య సానుకూలంగా స్పందించి జిల్లా మైనార్టీ కమిటీలో చోటు కల్పిస్తానని హామీ ఇచ్చారు

# గాయత్రి బ్యాంకు వారిచే నామినికి ప్రమాదభీమా చెక్కు అందజేత

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 15



గాయత్రి బ్యాంకు రాయికల్ శాఖ యందు జరిగిన ఒక కార్యక్రమంలో గాయత్రి బ్యాంకు యొక్క ఖాతాదారులైన కండ్లపెల్లి సాయిరాజ్ ప్రమాదవశాత్తు మరణించగా, మృతుడికి ది గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు యందు గల గాయత్రి నిర్బయ సేవింగ్ ఖాతాపై గల ప్రమాదభీమా సౌకర్యం ద్వారా నామిని అతని తల్లి కండ్లపెల్లి లక్ష్మి కి 1లక్ష రూపాయల చెక్కును రాయికల్ తహసీల్దార్ ఎస్. నాగార్జున చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగారాయికల్ తహసీల్దార్ శ్రీ ఎస్. నాగార్జున మాట్లాడుతూ మధ్యతరగతి వ్యాపార, ఉద్యోగ వర్గ ప్రజలకు గాయత్రి బ్యాంకు వారు ఋణాలను ఇస్తున్నారని, నామమాత్రపు చార్జీలతో లక్ష రూపాయల ప్రమాద భీమా ద్వారా ఖాతాదారుల కుటుంబాలకు తమ వంతు బాధ్యతని నిర్వర్తించగలుగుతున్నారని అన్నారు. వినియోగదారులకు 24 గంటలు ఎటిఎం లలో నగదు అందుబాటులో ఉంచడం ద్వారా మెట్ పల్లి, పరిసర ప్రాంత ప్రజల నగదు అవసరాలను తీరుస్తున్నామని అన్నారు. అనంతరం బ్రాంచి మేనేజర్ శ్రీ ఎస్.మధు మాట్లాడుతూ మైక్రో ఎటిఎం , ఏసీపీస్ సేవల ద్వారా వినియోగదారులకు చెల్లింపులు చేయడం జరుగుతుంది. వినియోగదారులకు ఈ- కే.వై.సి ద్వారా ఖాతాలను ఓపెన్ చేయడం జరుగుతుంది. కేవలం 0.90% సాలుసరి వడ్డీకే బంగారు ఆభరణాలపై గ్రాముకు అత్యధికంగా రూ॥ 8,600/- తో ఋణాలను అందిస్తున్నారని, అలాగే రైతులకు వ్యవసాయ రుణాలను కూడా అందిస్తున్నారని తెలియజేశారు. బ్యాంకు యొక్క (కస్టమర్ సర్వీస్ పాయింట్) బ్యాంకింగ్ కరస్పాండెంట్స్ని నియమించి వినియోగదారుల చెంతకు బ్యాంకు సేవలను తీసుకువచ్చారని తెలియజేశారు. సేవింగ్ ఖాతాలు ప్రారంభించుటకు కావలసిన ఫోటో, జిరాక్స్ ల ను బ్యాంకు యందే ఉచితంగా అందిస్తున్నామని, వ్యాపారస్తులకు వ్యాపార వృద్ధికై ఋణాలను అందిస్తున్నామని, అలాగే కిసాన్ వికాస్ పత్రాలు, పోస్టుఆఫీస్ డిపాజిట్లపై కూడ కేవలం 0.83 పైసలకే అనగా 10% (పర్ అనమ్) రేటుకి ఋణసౌకర్యం అందిస్తున్నామని వినియోగదారులు ఇట్టి సౌకర్యాన్ని వినియోగించుకోవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ శ్రీ ఎస్.మధు, సీనియర్ ఆఫీసర్ జి. రాము, జూనియర్ ఆఫీసర్ ఎమ్.ఏ. ఆసీఫుద్దీన్, ఆర్ ఐ దాసరి పద్మయ్య, రామకృష్ణ, గన్నవరం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి తార్నాక డివిజన్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు ఘన సత్కారం

సికింద్రాబాద్, ఏప్రిల్ 15 (వార్తా ప్రతినిధి):

బిజెపి పార్టీ అధిష్టానం పిలుపు మేరకు బుధవారం లాలాపేట్ మున్సిపల్ గ్రౌండ్ లో పారిశుద్ధ్య కార్మికులను డివిజన్ అధ్యక్షులు బండారి ఉపేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ శుభ్రత, ఆరోగ్య పరిరక్షణలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు అపారమని కొనియాడారు. వారి కృషిని గౌరవిస్తూ శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగేశ్వర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, పోచయ్య యాదవ్, వీరన్న, ప్రకాష్ గౌడ్, కృష్ణమూర్తి, జమ్మికుంట వేణు, కరుణాకర్ తో పాటు పలువురు పాల్గొన్నారు పలువురు బిజెపి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మేడ్చల్ జిల్లా డిపిఆర్ఓ స్వర్ణలత పై కలెక్టర్ కు ఫిర్యాదు

**ఈ జిల్లాకు డిపిఆర్ఓగా పనికిరాదు**

**ఒక ఫైల్ తెమ్మంటే మరో ఫైల్ తెస్తుంది**

**అక్రిడేషన్ కమిటీలో అంతా ఆమెదే మార్క్**

**ఒకే యూనియన్ నుంచి ఐదుగురు అక్రిడేషన్ కమిటీ సభ్యులు**

**ఓ సామాజిక వర్గానికి డిపిఆర్ఓ పెద్దపీట**

**వివిధ శాఖల అధికారుల నుంచి డిపిఆర్ఓ పై ఫిర్యాదులు**



మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి, వార్త మిర్రర్, ఏప్రిల్ 15 : మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా డిపిఆర్ఓ గా పనిచేస్తున్న స్వర్ణలతపై జిల్లాకు సంబంధించిన వివిధ శాఖల అధికారులు, వివిధ పత్రికల జిల్లా రిపోర్టర్లు కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి కి ఫిర్యాదు చేశారు. డిపిఆర్ఓ పనితీరు పై గతంలో వివిధ శాఖల అధికారులు, వివిధ దినపత్రికల జిల్లా రిపోర్టర్లు పలు సమస్యలను తన దృష్టికి తెచ్చారని, డిపి ఆర్ఓ గా ఈ జిల్లాకు ఆమె పనికి రాదన్నారు. ఒక ఫైలు తమంటే మరో ఫైలు తెచ్చేదని సరైన అవగాహన లేదన్నారు. మొన్నటికి మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో నామినేషన్ వేసిన అభ్యర్థుల జాబితాలో తప్పుల కూడిక తో ముగ్గురిని గల్లంత చేసి పత్రికా ప్రకటన విడుదల చేసిన విషయాన్ని పలువురు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా సమీక్ష సమావేశాలు, డిపిఆర్ఓ నుంచి విడుదలయ్యే పత్రికా ప్రకటనలు స్పష్టత లేకుండా విడుదల చేసిన కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వాటిని కలెక్టర్ సానుకూలంగా పరిశీలించారు. అదే విధంగా విడుదల చేసిన అక్రిడేషన్ కమిటీలో ఒకే యూనియన్ కు సంబంధించిన ఐదుగురు వ్యక్తులను ప్రకటించడం, ఒక సామాజిక వర్గానికి డిపిఆర్ఓ ప్రాధాన్యత ఇస్తున్న విషయం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అక్రిడేషన్ కమిటీ ఎంపికలు తన ప్రమేయం ఏమీ లేదని, జాబితా మొత్తం డిపిఆర్ఓ నే రికమెండ్ చేశారని కలెక్టర్ స్పష్టం చేశారు. అక్రిడేషన్ కమిటీ సభ్యుల ఎంపిక విషయమై డి పి ఆర్ ఓ స్వర్ణ లతను సంప్రదిస్తే నాకేమీ సంబంధం లేదు, అంతా కలెక్టర్రే ఎంపిక చేశారని సమాధానం ఇవ్వడం కోస మెరుపు. అక్రిడేషన్ కమిటీ విషయంలో టిడబ్ల్యూజేఎఫ్ నుంచి ఎంపిక విషయంలో డిపిఆర్ఓ ను ప్రశ్నిస్తే పెండింగ్లో ఉందని సమాధానం ఇచ్చారు. ఎంపిక చేసిన ప్రొసీడింగ్స్ని ఇవ్వమని కోరగా నేటికీ ఆరు రోజులు కావస్తున్న డిపిఆర్ఓ స్పందించకపోవడం ఆమె ఒంటెద్దు పోకడకు నిదర్శంగానే భావించాల్సి వస్తుంది. డి పి ఆర్ ఓ పని తీరుపై తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు .మేడ్చల్ జిల్లాకు ఎంతో ప్రాముఖ్యత ఉందని జిల్లా ఉనికి నాలుగు దిశలు వ్యాపించాలంటే అర్హత, అనుభవం కలిగిన డిపిఆర్ఓ ఉండాలని వారన్నారు.

# స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి: ఓయూ విద్యార్థుల విజ్ఞప్తి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 15: స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పేద, మధ్యతరగతి, బడుగు బలహీన వర్గాలకు చెందిన మెరిట్ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. గత నాలుగేళ్లుగా దాదాపు రూ.10 వేల కోట్ల స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పెండింగ్లో ఉన్నాయని, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 22 నుండి 25 లక్షల మంది విద్యార్థులు ప్రభావితమవుతున్నారని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా కొంతమంది విద్యార్థులు కుటుంబ ఆభరణాలు తాకట్టు పెట్టి ఫీజులు చెల్లించాల్సిన పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయడంతో పాటు ప్రొఫెసర్ల ఖాళీలను భర్తీ చేసి, నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాలను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.



# ఈ నెల 20న అమెరికాకు భారత బృందం! వాటిపై కీలక చర్చలు



భారత్-అమెరికా వాణిజ్య చర్చలు ఈ నెల చివరలో పునఃప్రారంభం కానున్నాయి. మూడు నెలల విరామం తర్వాత ఏప్రిల్ 20న భారత ప్రతినిధి బృందం అమెరికాలో ముఖాముఖి సమావేశమవుతుంది. చట్టపరమైన వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేయడం, అమెరికా వాణిజ్య దర్యాప్తులకు పరిష్కారం కనుగొనడం ఈ చర్చల లక్ష్యం. భారత్, అమెరికా వాణిజ్య సంబంధాలపై మరోసారి దృష్టి కేంద్రీకృతమైంది. ఈ నెల చివర్లో ఇరుదేశాలు ముఖాముఖి వాణిజ్య చర్చలను పునఃప్రారంభించనున్నట్లు వాణిజ్య వర్గాలు తెలిపాయి. ప్రధాన సంధానకర్త నేతృత్వంలోని భారత ప్రతినిధి బృందం ఏప్రిల్ 20 నుంచి అమెరికాలో పర్యటించనుంది. సుమారు మూడు నుంచి నాలుగు నెలల విరామం తర్వాత జరగనున్న తొలి ప్రత్యక్ష సమావేశం కావడం విశేషం. ఈ మధ్యకాలంలో ఇరుపక్షాలు వర్చువల్ విధానంలో చర్చలు కొనసాగించాయి. ఫిబ్రవరి 7న విడుదలైన ఉమ్మడి ప్రకటనకు కొనసాగింపుగా ఈ చర్చలు సాగనున్నాయి. ముఖ్యంగా ఒక చట్టపరమైన వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేయడంపై దృష్టి పెట్టే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. అంతేకాక అమెరికా ప్రారంభించిన వివిధ వాణిజ్య దర్యాప్తులపై కూడా చర్చలు జరిగే అవకాశం ఉంది. భవిష్యత్తులో వాణిజ్య సమస్యలను ఎలా పరిష్కరించాలి, వాటికి సంబంధించి కార్యాచరణ ఎలా ఉండాలి అనే అంశాలపై ఇరుదేశాలు చర్చించనున్నాయి. ఈ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడానికి కాలపరిమితులు, తదుపరి చర్యలను ఉమ్మడిగా నిర్ణయించుకోవడమే ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. ఇదే సమయంలో అంతర్జాతీయ ఇంధన మార్కెట్పై కూడా కీలక వ్యాఖ్యలు వెలువడ్డాయి. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇరాన్ వివాదం ముగిసిన తర్వాత చమురు ధరలు భారీగా పడిపోవచ్చని అంచనా వేశారు. ఓ న్యూస్ ఛానెల్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం బ్యారెల్కు సుమారు 92 డాలర్ల వద్ద ఉన్న ధరలు యుద్ధం ముగిసిన తర్వాత గణనీయంగా తగ్గే అవకాశం ఉందన్నారు. అమెరికాలో ప్రస్తుతం గ్యాలన్కు 4 డాలర్లకు పైగా ఉన్న ఇంధన ధరలు కూడా ఎన్నికల సమయానికి గణనీయంగా తగ్గవచ్చని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో ప్రపంచ చమురు మార్కెట్లు, అలాగే వాణిజ్య చర్చలపై పెట్టుబడిదారులు

దృష్టి సారిస్తున్నారు. ఫిబ్రవరి 7న విడుదలైన ఉమ్మడి ప్రకటనకు కొనసాగింపుగా ఈ చర్చలు సాగనున్నాయి. ముఖ్యంగా ఒక చట్టపరమైన వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేయడంపై దృష్టి పెట్టే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. అంతేకాక అమెరికా ప్రారంభించిన వివిధ వాణిజ్య దర్యాప్తులపై కూడా చర్చలు జరిగే అవకాశం ఉంది. భవిష్యత్తులో వాణిజ్య సమస్యలను ఎలా పరిష్కరించాలి, వాటికి సంబంధించి కార్యాచరణ ఎలా ఉండాలి అనే అంశాలపై ఇరుదేశాలు చర్చించనున్నాయి. ఈ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడానికి కాలపరిమితులు, తదుపరి చర్యలను ఉమ్మడిగా నిర్ణయించుకోవడమే ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. ఇదే సమయంలో అంతర్జాతీయ ఇంధన మార్కెట్పై కూడా కీలక వ్యాఖ్యలు వెలువడ్డాయి. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇరాన్ వివాదం ముగిసిన తర్వాత చమురు ధరలు భారీగా పడిపోవచ్చని అంచనా వేశారు. ఓ న్యూస్ ఛానెల్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం బ్యారెల్కు సుమారు 92 డాలర్ల వద్ద ఉన్న ధరలు యుద్ధం ముగిసిన తర్వాత గణనీయంగా తగ్గే అవకాశం ఉందన్నారు. అమెరికాలో ప్రస్తుతం గ్యాలన్కు 4 డాలర్లకు పైగా ఉన్న ఇంధన ధరలు కూడా ఎన్నికల సమయానికి గణనీయంగా తగ్గవచ్చని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో ప్రపంచ చమురు మార్కెట్లు, అలాగే వాణిజ్య చర్చలపై పెట్టుబడి దారులు దృష్టి సారిస్తున్నారు.